05ATP04_05ATP04.qxd 05-12-2025 AM 12:25 Page 1



## .గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకే డిడిఓ కార్యాలయాలు

### - ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్‌పర్సన్

కదిరి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు డిడిఓ కార్యాలయాలను ప్రభుత్వం ప్రారంభించిందని కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి రాష్ట్ర వ్యాప్తంగా 77 డిడిఓ కార్యాలయాలను వర్చువల్ ద్వారా ప్రారంభించారు. అందులోభాగంగా కదిరి డిడిఓ కార్యాలయాన్ని చైర్‌పర్సన్, ఆర్డిఓ వివిఎస్ శర్మలు రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం డిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్చువల్ విధానంలో అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిడిఓ వెంకట రత్నం, డిఎస్‌పి శివనారాయణస్వామి, ఏపిడి శకుంతల, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, అటవీశాఖ అధికారి గుర్రప్ప, తహాశీల్దారు మురళీ కృష్ణ, ఎంపిడిఓ పోలప్ప, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపిడిఓ లు, డిప్యూటీ ఎ ంపిడిఓలు, ఏపిఓలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలి

### - డిఎస్‌పి శివనారాయణస్వామి

కదిరి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కదిరి డిఎస్‌పి శివనారాయణస్వామి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలో డిఎస్‌పి ఆధ్వర్యంలో ఫుడ్ పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంగించిన వాహన దారులపై జరిమానాలు విధించారు. కార్యక్రమంలో పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన విఆర్ రామిరెడ్డి



జగన్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున ్వఆర్ రామిరెడ్డి

తాడి వ త్రి టౌ న్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

తాడేపల్లి వైఎస్ఆం ్సిపి కేంద్ర కార్యాలయ ్ంలో మాజీ ముఖ్య మంత్రి, వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గురు వారం తాడిపత్రి మాజీ వైసిపి ఇన్‌చార్జ్ విఆర్ రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ తదితర అంశాలపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో చర్చించినట్లు అయన తెలిపారు.

## శ్రీహరి ఫర్టిలైజర్స్ షాప్ లో అధికారులు తనిఖీ.రూ. 94420 విలువ గల విలువల అమ్మకాలు నిలుపుదల.ఏ డి ఏ.

అనంతపురం రూరల్, డిసెంబర్ 04 ప్రభాతవార్త : అనంత రూరల్ మండలం కక్కలపల్లి పంచాయతీ లోని టమాటా మండి సమీపంలో ఉన్న శ్రీహరి ఫర్టిలైజర్స్ దుకాణం లో గురువారం అనంత డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి. ఎం అల్తాఫ్ అలీ ఖాన్, మండల వ్యవసాయ అధికారి వెంకట్ కుమార్ కలసి తనిఖీలు నిర్వహించగా అ ఎరువుల దుకాణం లో ఖీవీఖీఫార్ములు లేకుండా ఉన్న 700 కేజీలు,లీటర్ల ఎరువు లను అమ్మకం నిలుపుదల చేయడం అయినది ఈ ఎరువు ల విలువ రూ.94420 ఉంటుందని ఆయన తెలిపారు



శ్రీహరి ఫర్టిలైజర్స్ షాప్ లో రికార్డును పరిశీలిస్తున్న అధికారులు.

## 40 సంవత్సరాల సమస్యకు పరిష్కారం

### - జె.సి సొంత నిధులతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన - రూ.4 కోట్ల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

గత 40 సంవత్సరాలుగా మురిగునీటి కాలువతో ఇబ్బందులు పడుతున్న గాంధీకట్ట, పాతకోట, శ్రీరాములపేట, నంద్యాలరోడ్డు కాలనీవాసుల దీర్ఘకాలిక సమస్యకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో పరిష్కారం లభించునుంది. తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి తాడిపత్రి పట్టణాభివృద్ధిలో భాగంగా గాంధీకట్ట వద్ద నుంచి నంద్యాల రోడ్డు వరకు ఉన్న ఓపెన్ డ్రైన్‌ను మూసివేసి దాని స్థానంలో 4 కోట్ల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించి దానిపై రోడ్డును వేసే పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి మాట్లాడుతూ ఓపెన్ డ్రైనేజ్ కాలువను అండర్ డ్రైనేజీ కాలువ చేస్తూ దానిపై రోడ్డు నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. 30-40 సంవత్సరాల నుంచి ఓపెన్ డ్రైనేజ్ కాలువ వాసనతో దోమలతో కాలనీ వాసులు ఇబ్బందులు పడేవారని వారి సమస్యకు పరిష్కారం చూపినందుకు 4 కోట్లు వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగిందని దీని ద్వారా వాహనదారులకు ఈ రహదారి వెంట వెళితే మూడు కిలోమీటర్లు కలిసి వస్తుందని కాలనీవాసుల సమస్యను పరిష్కరిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంతటి చక్కటి అవకాశం నాకు ఇచ్చినందుకు ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించేలా దృష్టి పెట్టాలి

### - పార్టీ నాయకులకు ఎమ్మెల్యే దిశా, నిర్దేశం

పుట్లూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

గ్రామాల్లో కూటమి నాయకులు ప్రజా సమస్యలను తెలుసుకొని అవి పరిష్కారం అయ్యేలా అధికారులతో చర్చించాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కూటమి నేతలకు దిశా, నిర్దేశం చేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం అనంతరం మండలంలోని కూట మి నాయకులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజలు సమస్యలపై ఇచ్చిన వినతులపై అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. అంతేకాకుండా మండలంలోని నాయకులు సమావేశమై గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలో జాబితా తయారు చేసి తమకు అందజేయాలని కోరారు. అందులో కూడా మొదటి ప్రాధాన్యతగా ఏ పనులు చేయాలో తెలపాలని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాసులనాయుడు, బాలరంగయ్య, కులశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌నాయుడు, చెన్నారెడ్డి, గోపాల్‌రెడ్డి, పుల్లారెడ్డి, వేణు, రామాంజి, శ్రీపతినాయుడు, చంద్ర, బ్రహ్మయ్య, రవికుమార్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కూటమి నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## ప్రజా సమస్యలు పరిష్కారం చేసేందుకు ప్రజాదర్బార్

### - ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజలు

పుట్లూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ప్రజా సమస్యలు తెలుసుకొని వాటికి పరిష్కారం చూపెందుకే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో గురువారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజల నుండి ఎమ్మెల్యే వినతులు స్వీకరించి సమస్యలపై సంబందిత అధికారులతో చర్చించారు. సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించే దిశగా అధికారులు పని చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే భావంతో ప్రజల వద్దకే పాలన అందించి వారి సమస్యలు నేరుగా తెలుసుకొని వాటికి పరిష్కారం చూపేలా కూటమి ప్రభుత్వం చూస్తోందని, అధికారులు ప్రజా సమస్యలపై ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. మండలంలో ప్రజల నుండి దాదాపు 147 వినతులు స్వీకరించడం జరిగింది. ఇందులో రెవెన్యూ శాఖకు సంభందించి 78, హౌసింగ్ 39, పంచాయితీరాజ్ 7, వ్యవసాయశాఖ 2, ఆర్టీసి 3, ఆర్‌డబ్ల్యుఎస్ 7, పోలీస్ శాఖకు 2, ఎలెక్ట్రికల్ సంబంధించి 3 అర్జీలు స్వీకరించామని వాటిని అధికారులు వీలైనంత త్వరలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలో రెవెన్యూ శాఖలో రెగ్యులర్ తహాశీల్దార్ లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, త్వరలో జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి తహాశీల్దార్‌ను నియమించేలా చూస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పుట్లూరు మండలంలోని సుబ్బరాయసాగర్ ప్రాజెక్టు నుండి సాగునీటి విడుదలలో గేట్ల మరమ్మత్తుల కారణంగా ఆలస్యమైందని, ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఉన్నత స్థాయి అధికారులు పరిశీలించి గేట్ల మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేసి సాగునీటి విడుదలకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇటీవల అరటి గిట్టుబాటు ధర తగ్గడంతో రైతులు ఇబ్బంది పడ్డారని అయితే రైతులకు గిట్టుబాటు ధర ఆశాజనకంగా ఉండేందుకు, అలాగే అధిక ధరలకు గిట్టుబాటు అయ్యేలా ఎగుమతి చేసేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుం టోందన్నారు. ప్రస్తుతం అరటి గిట్టుబాటు ధర పట్ల రైతులు ఇబ్బంది గురవడం లేదని స్వయానా రైతులే తనకు తెలియజేశారని, వైసిపి నాయకులు చేస్తున్న ప్రలోభాలను రైతులు నమ్మవద్దని కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, తహాశీల్దార్ శేషారెడ్డి, ఎంపిడిఓ అలివేలమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ శివప్రసాద్, డిటి మహబూబ్‌బాష, సిడిఎస్‌టి రాజా, పంచాయతీరాజ్ డిఈ జ్యోతి, సిడిపిఓ భారతి, హెచ్‌ఎల్‌సి అధికారులు సూర్యనారాయణ, శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ ప్రవీణ్, పిఆర్ ఏఇ నరసింహారెడ్డి, ఎంఇఓలు శ్రీదేవి, ప్రేమ్‌కుమార్, పలువురు మండల స్థాయి అధికారులు, సచివాలయం ఉద్యోగులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

పుట్లూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వైసిపి మండల కన్వీనర్ పొన్నంపాటి మహేశ్వర్‌రెడ్డి గురువారం ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్లూరు మండలంలోని పుట్లూరు. కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులకు నీరు అందడంలేదన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా మండలంలోని చెరువులు ఎండిపోయాయన్నారు. భూగర్భజలాలు, అడుగంటిపోయి తాగు, సాగునీరు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే సుబ్బరాయసాగర్ గేట్లు నెలకావస్తున్నా సరిచేయలేదని, హెచ్ఎల్‌సి అధికారులు కేవలం 15 రోజుల్లో పూర్తి చేస్తామని తెలియచేశారని కానీ అధికారుల నుండి ఎటువంటి స్పందన లేదన్నారు. రైతులను దృష్టిలో వుంచుకుని వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలన్నారు. అలాగే అరటి పంటకు గిట్టుబాటు ధర రైతులు గుండెకోతకు గురవుతున్నారన్నారు. అరటి కొనుగోలుదారులు లేక పండ్లను పశువులకు వేస్తున్నా రన్నారు. ప్రభుత్వం వెంటనే గిట్టుబాటు ధర కల్పించాలన ్నారు. అదేవిధంగా మొక్కజొన్న రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రమణయాదవ్, సాంబశివారెడ్డి, రమాకాంత్‌రెడ్డి, మనోహర్, శివరామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేస్తున్న వైసిపి నాయకులు

## శ్రీ చింతల వేంకటరమణస్వామి ఆలయంలో ఘనంగా ఆకాశ దీపోత్సవం

### - ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

### - గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఆలయం

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో గురువారం రాత్రి ఆకాశదీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందచేసి ఆశీర్వదించారు. ఇందులో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు మురళీస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రమిదల్లో ఆకాశ దీపాలను వెలిగించారు. వాటిని ఆలయ అర్చకులు తలలపై పెట్టుకుని మేళతాళాలతో ధ్వజస్తంభాల వద్దకు చేరుకున్నారు. ఆలయం ముందు భాగంలో వున్న రెండు ధ్వజస్తంభాలపై ఆకాశదీపాలను వుంచారు. భక్తుల గోవింద నామస్మరణ తో ఆలయం మారుమ్రోగి ంది. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి ఆకాశదీ పోత్సవాన్ని వీక్షించారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, కౌ న్సి లర్లు, ఆలయ ఇఒ రామా ంజనేయులు, దామోదర్ దాస్, తదితరులు పాల్గొన్నారు.



ఆకాశ దీపాన్ని వెలిగిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

## సమాజానికి జర్నలిస్టుల బాధ్యత ముఖ్యం: ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి

బళ్లారి డిసెంబర్ 4 ప్రభాతవార్త:

కర్ణాటక జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఆర్) బళ్లారి యూనిట్ కొత్త ఆఫీస్ లో బళ్లారి జర్నలిస్ట్స్ అసోసియేషన్‌లో కొత్తగ వివిధ హోదాలు పొందిన వారి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈరోజు బళ్లారి జిల్లా పత్రికా భవన్‌లో ఘనంగా జరిగింది. కార్యక్రమాన్ని ప్రారంభించిన బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి కళ్ళు మరియు చెవులు అని అన్నారు. పారదర్శక సమాచారాన్ని అందించే బాధ్యత చాలా ముఖ్యం అని తెలియజేశారు.

బళ్లారి మున్సిపల్ మేయర్ పి.గాదేప్ప మాట్లాడుతూ పత్రిక మరియు మీడియా రంగం ప్రజా ప్రభుత్వంలో నాలుగవ అంగముగా ఉందని పత్రికా రంగం బలం, బాధ్యత మరియు భవిష్యత్తు పని ప్రణాళిక గురించి తెలియజేశారు మరియు కొత్త బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా యూనిట్ అధ్యక్షుడు యల్పి వలిభాసతో సహ కొత్తగ వివిధ హోదాలు పొందిన వారికి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.రాష్ట్ర అధ్యక్షుడు మురాష్ శివపూజే, మేయర్ పి.గాదేప్ప, డిప్యూటీ మేయర్ ముబీనా, మాజీ మేయర్ ఎం. రాజేశ్వరి సుబ్బారాయుడు, కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ నిష్టి రుద్రప్పతో సహ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని వినోద్ చౌహాన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ప్రారంభ ఉపన్యాసం డాక్టర్ గిరీష్ కుమార్ గౌడ అందించారు మరియు ధన్యవాదాలను జిల్లా అధ్యక్షుడు యల్పి వాలి భాషా చేశారు.జర్నలిస్టులు, అసోసియేషన్ సభ్యులు మరియు ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో బళ్లారి యూనివర్సిటీకి చెందిన లోకేష్ రాథోడ్‌కు కాంస్య పతకం

బళ్లారి డిసెంబర్ 4 ప్రభాతవార్త:

విజయనగరం శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీకి చెందిన లోకేష్ రాథోడ్ (జి.బి.ఆర్. కాలేజ్ హువినహడగలి) డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 5 వరకు రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన 5వ ఎడిషన్ ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో డెకాథ్లాన్ విభాగంలో కాంస్య పతకంతో మూడవ స్థానంలో నిలిచారు.

క్రీడా మంత్రిత్వ శాఖ, భారత క్రీడా అథారిటీ, భారత విశ్వవిద్యాలయాల సంఘం మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, రాజస్థాన్ ప్రభుత్వం సహకారంతో ఈ పోటీలు జరిగాయి. వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, రిజిస్ట్రార్ (మూల్యాంకనం), ఆర్థిక అధికారులు, శారీరక విద్య మరియు క్రీడల విభాగం వ ం రి య ్ ఞ విశ్వవిద్యాలయం యొక్క బోధన మరియు బోధనేతర సిబ్బంది అతని విజయాన్ని అభినందించారు మరియు జట్టు మేనేజర్ మల్లికార్జున.వై మరియు కోచ్ బడేసాబాను అభినందించారు.



## కోలాచలం వెంకటరావు విగ్రహాన్ని ప్రతిష్టించాలని వినతి.

బళ్లారి డిసెంబర్ 4 ప్రభాతవార్త:

దివంగత కోలాచలం వెంకటరావు విగ్రహం మరియు నామఫలకాలను ప్రతిష్టించాలని కోలాచలం విశ్వ ప్రకాష్ ద్వారా నగర ఎమ్మెల్యే నర భరత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. బళ్లారికి కోలాచలం చేసిన వివిధ సాహిత్య మరియు సాంస్కృతిక సేవల గురించి ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లిన బ్రాహ్మణ సంఘం నాయకులు ఒప్పించారు. అఖిల కర్ణాటక బ్రాహ్మణ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనాథ్, అఖిల కర్ణాటక బ్రాహ్మణ మహాసభ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు సతీష్ దేశాయ్, సిమెంట్ గిరి ప్రసాద్, నాయక్మల్ రావు, మంజునాథ్ భట్, కె. ప్రకాష్, జోయిస్ శ్రీనాథ్, బాదనహట్టి రఘునందన, సమర్థ్, రఘు, డొక్కి గిరి, బజారాడ హరి ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులను కలసిన చిరంజీవి రెడ్డి

అనంతపురం సిటీ.డిసెంబర్ 4.ప్రభాత వార్త.కేంద్ర మంత్రి కుమారస్వామి,దేవన్న లను రాష్ట్ర బీజేపీ సెల్స్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవి రెడ్డి గురువారం కలిశారు. ఢిల్లీలోని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమార స్వామి, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి దేవన్న లను వారి కార్యాలయంలో కనంపల్లి చిరంజీవి రెడ్డి కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలో ఆయా శాఖల పరిధిలో చేపట్టాల్సిన పనుల గురించి ఆయన మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయనతో పాటు కర్నాటకకు చెందిన మాజీ ఎమ్మెల్సీ నారాయణ స్వామి పాల్గొన్నారు.





కేంద్ర మంత్రులతో బీజేపీ సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి.

## రైతులకు యూరియా పంపిణీ చేసిన సొసైటీ సిబ్బంది



యూరియా అందచేస్తున్న దృశ్యం

అమడగూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రం లో గురువారం మండంలోని వివి ధ గ్రామాల రైతులకు స్థానిక సొసై టీ కార్యాలయంలో యూరి యా బస్తాలను పంపిణీ చేశారు. రైతు లు ఎటువంటి ఇబ్బందులకు గురికా కూడదని సొసైటీ అధ్యక్షులు గోపా ల్‌రెడ్డి తెలిపారు. రాబోవు రోజుల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పి స్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేకల శ్రీనివాసులు, వేమనారాయణ, సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మహాసభలకు హ్యూమన్‌రైట్స్ సభ్యులకు ఆహ్వానం



కమిటీని ఏర్పాటు చేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

9వ మహాసభలను జరుగుతు న్న నేపథ్యంలో సమాచారహక్కు పరిరక్షణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఏ.హొన్నూరప్ప గురు వారం హ్యూమన్ రైట్స్ అసోసి యేషన్ ఫర్ జస్టిస్ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఇందు లో భాగంగా తాడిపత్రిలోని హ్యూమన్ రైట్స్ కార్యాలయానికి వచ్చి హ్యూ మన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం అనంతపురం జిల్లా సభ్యులు, హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ సభ్యులు కరుణ కుమార్, నాగబాబు, మహబూబ్‌బాషా, విజయలక్ష్మి, రామతులసి, శంషాద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి హాజరుకానున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

అమడగూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఆమడగూరులో శుక్రవారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ముఖ్యఅతిథులుగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి హాజరుకానున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఆమడగూరు మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో ఉదయం 10.30 గంటలకు ఏర్పాటు చేస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి హాజరుకానున్నారు. అలాగే ఉదయం 11.30 గంటలకు అమడగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఏర్పాటు చేయనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి హాజరుకానున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు అమడగూరు కేజీబివి పాఠశాలలో ఏర్పాటు చేయనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి హాజరుకానున్నారు. అలాగే అమడగూరు ఎంపిడిఓ కార్యాలయంలో మధ్యాహ్నం 2.30 గంటలకు ఏర్పాటు చేయనున్న ప్రజాగ్రీవెన్స్ కార్యక్రమంలో వారు పాల్గొననున్నారని గోపాల్‌రెడ్డి తెలిపారు.

## తాడిపత్రి నియోజవర్గం సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం నూతన కమిటీ

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గం సమాచారం హక్కు చట్టం నూతన కమిటీని గురువారం తాడిపత్రి పట్టణంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరహాల్ పక్కన వున్న సమాచార హక్కు కార్యాలయంలో ఎన్నుకున్నారు. సమాచార హక్కు జిల్లా అధ్యక్షులు గౌరవనీయులైన ఏ.హొన్నూరప్ప, జిల్లా ఉపాధ్యక్షులు కోటిగంటి నబిరసూల్, అంకె రామలింగయ్య, జిల్లా జనరల్ సెక్రెటరీ హుస్సేన్‌పీరా ఆధ్వర్యంలో తాడిపత్రి నియోజకవర్గం సమాచార హక్కు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో తాడిపత్రి అధ్యక్షులుగా టంగుటూరు వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు నగరం బ్రహ్మయ్యఆచారి, గౌరవ సహాయ అధ్యక్షులు కె.రామకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు డికె హుస్సేన్, ఉపాధ్యక్షులు కె.ఆనందరావు, డి దస్తగిరి ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య చారి సంయుక్త కార్యదర్శి రామబ్రహ్మం ఆర్గనైజింగ్ కె.నాగేష్, కోశాధికారి వి.హుస్సేన్, సహాయ కార్యదర్శి టి.వెంకటేష్, కమిటీ సభ్యులు ఎస్.గోవిందా, ఎస్.ఫక్రుద్దీన్, పి.రవికుమార్ కమిటీ సభ్యులుగా నియమించారు.

## వృద్ధురాలు మెడలో బంగారు గొలుసు చోరీ

అమడగూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

అమడగూరు మండలం మహమ్మదాబాద్ గ్రామంలో గురువారం ఉదయం మౌలాలి అనే వృద్ధురాలు మెడలో గుర్తుతెలియని దొంగలు బంగారు గొలుసు చోరీ చేసి పరారయ్యారు. విషయం తెలుసుక ్న్న నల్ల మాడ సిఐ నరేందర్‌రె డ్డి పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగిన సంఘటనను తెలుసుకొని ఆరా తీశారు. సీసీ కెమెరాల సహాయంతో దొంగల ను పట్టుకుం టామన్నారు. గ్రామస్తులు బంగారు ఆభరణాలు వేసుకొని ఒంటరిగా బజారు కు వెళ్లకూడదని తగు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు తెలియచేశారు.



బాధితురాలు మౌలాలి

# ఇండియన్ ముస్లీం దూదేకులగా హాల్ టికెట్లు, టీసీలు జారీ చేయండి

**-వినతిపత్రం ఇవ్వడానికి యత్నించగా తిరస్కరించిన ఎంఈవో**

**-డీఈవో నుండి ఉత్తర్వులు తీసుకొని తనవద్దకు రావాలని సూచన**

ఉరవకొండ, డిసెంబరు 4 ప్రభాతవార్త



వినతిపత్రం అందిస్తుండగా తిరస్కరిస్తున్న ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప

తమ సామాజిక వర్గానికి చెందిన 10వ తరగతి విద్యార్థులకు ఇండియన్ హిందూ దూదేకులకు బదులుగా ఇండియన్ ముస్లీం దూదేకులగా హాల్ టికెట్లు, టీసీలు జారీ చేయాలని దూదేకుల సంఘం నాయకులు పి.లెనిన్‌బాబు కోరారు. ఈ మేరకు గురువారం ఆయన మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్పకు వినతిపత్రం అందించడానికి వెళ్లగా ఆయన తిరస్కరించారు. తనకు డీఈవో ద్వారా ఉత్తర్వులు ఇప్పించాలని అప్పుడే వినతిపత్రం తీసుకుంటానని నేను వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకోనని చెప్పారని పి.లెనిన్‌బాబు తెలిపారు. నూర్బాష, దూదేకుల, పింజారి, లద్దాఫ్‌గా పిలువబడే మా కుల పూర్వీకులు ఎన్నో తరాలుగా ఇస్లాం ధర్మాన్ని స్వీకరించి పాటిస్తున్నారన్నారు. తమ పుట్టుక నుండి మరణం వరకు అన్ని కార్యక్రమాలు ఇస్లాం పద్ధతి ప్రకారమే జరుగుతాయని ఇలా ముస్లీం మైనార్టీలలో అంతర్భాగంగా ఉన్నామన్నారు. మా కులం వారికి అవగాహన లేకనో, స్కూళ్లలో టీచర్లకు తెలియకనో ఇన్ని తరాలుగా ఇస్లాం ధర్మంలో ఉన్నా కూడా మా పిల్లల సర్టిఫికేట్లలోను, చదువులోను కొలమానంగా చూసే 10వ తరగతి హాల్ టికెట్లు, టీసీల్లో హిందూ దూదేకులుగా నమోదు చేస్తున్నారన్నారు. గతంలోని ప్రభుత్వాలు నూరాబ్రష, దూదేకుల, పింజారి, లద్దాఫ్ కులస్తులు ముస్లీం మైనారీలలో అంతర్భాగమేనని చెబుతూ సర్క్యులర్లు కూడా జారీ చేశారన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న మా విద్యార్థుల హాల్ టికెట్లు, టీసీ తదితర సర్టిఫికెట్లలో ఇండియన్ హిందూ దూదేకులకు బదులుగా ఇండియాన్ ముస్లీం దూదేకులుగా నమోదు చేయాలని కోరుతున్నామని పి.లెనిన్‌బాబు విన్నవించారు.

# అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు దరఖాస్తు చేసుకోండి

అగళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

అగళి మండలంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు ప్రభుత్వం అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పేరిట తాత్కాలికంగా 5 నెలలపాటు ఉపాధ్యాయులుగా బోధించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ కృష్ణమూర్తిరాజు తెలిపారు. మండలంలో స్థానికులైన అభ్యర్థుల నుంచి ఈ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం అన్నారు. హిందీ-2 ఖాళీగా ఉన్నాయని వీటికి అర్హత బిఏ, బిఎడ్ హిందీ, జీవశాస్త్రం-1 ఖాళీగా ఉందని ఈ పోస్టుకు బిఎస్సీ, బిఎడ్ పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. నియామకమైన వారికి నెలకు 12,500 ప్రకారం ఐదు నెలల గౌరవ వేతనం ఇవ్వబడునని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు, స్థానికులైన వారు దరఖాస్తు చేసుకోవాలని, మండలంలో లేని యెడల పక్క మండలాల వారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తులను ఈ నెల 5వ తేదిలోపు ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 7న మేడాపురంలో ఉచిత కంటి ఆపరేషన్లు వైద్య శిబిరం

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని మేడాపురం గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ధర్మవరం మిడ్ టౌన్ సహ కారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డి.నాగభూషణం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్‌కు ఎంపికైన వారిని అదే రోజు సాయంత్రం బెంగళూరులోని శంకర కంటి ఆసుపత్రికి ఆపరేషన్‌కు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపుకు హాజరయ్యేవారు వారి వెంట ఆధార్ కార్డు రేషన్ కార్డు రెండు ఫోటోలు తదితరాలను తీసుకుని రావాలని సూచించారు.

# బీసీ కాలనీలో 33/11 కేబుల్ వైర్లను తొలగించేలా చర్యలు..

కొత్తచెరువు డిసెంబర్ 4 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ కి వినతిస్తున్న డైరెక్టర్ శ్రీనివాసులు దృశ్యం

కొత్తచెరువు మండల కేంద్రం లో ఉన్న బీసీ కాలనీ లో దీర్ఘకాలికంగా ఉన్న 33 /11 కేబుల్ విద్యుత్ వైర్లను తొలగించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ కి వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు వినతి పత్రం ద్వారా విన్నవించారు బీసీ కాలనీ లో చాలాచోట్ల ఇళ్లకు పై భాగాన అందే ఎత్తులో ఉన్నా 33 లెవెన్ కె.వి వైర్లను తొలగించేలా చర్యలు చేపట్టాలని అధికారులు కోరారు. కాలనీలో ఈ సమస్య దీనికి కాలికంగా ఉంది కావున విద్యుత్ శాఖ అధికారులు సమస్యాత్మకంగా ఉన్నచోట నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి 33 లెవెన్ కేబుల్ వైర్లను మార్చాలని కోరారు ఈ కార్యక్రమంలో సలక్కగారి శ్రీనివాసులు, రిటైర్డ్, టీచర్ నాగేంద్రప్రసాద్, వెంకట్ నారాయణ, టైలర్ కొండప్ప తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ డే

పరిగి డిసెంబర్ 4(ప్రభాత వార్త):

పరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం జరగబోవు మెగా పేరెంట్స్ మరియు ఉపాధ్యాయుల దినోత్సవానికి పిల్లల యొక్కతల్లిదండ్రులను పూర్వ విద్యార్థులను శ్రేయోభిలాషులను సమావేశానికి హాజరై పాఠశాల యొక్క అభివృద్ధి గురించి చర్చించి సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమి టి చైర్మన్ ఆహ్వానించారు.

# 12 లక్షల రూపాయలతో సిసిరోడ్డు భూమి పూజ

సోమందేపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త



సిసి రోడ్ ఏర్పాటు పూజలో పాల్గొన్న మండల నాయకులు

మండల కేంద్రంలోని సప్తగిరి కాలనీ కురవీధులు 12 లక్షలు వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ ఏర్పాటుకు పూజా కార్యక్రమాన్ని మండల నాయకులు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం బిసి సంక్షేమం నిజాలీ చేనేత జౌళి శాఖమంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న సీసీ రోడ్డుకు భూమి పూజ చేయడం నీరగంటి చంద్ర ప్రత్యేక చొరవతో త్వర త్వరగా పూర్తి కావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేశులు, మాజీ మండల కన్వీనర్ సిద్ధ లింగప్ప ,మండల ప్రధాన కార్యదర్శి బి శివ శంకర్ యాదవ్ ,మండల బిసి సెల్ అధ్యక్షుడు జు శివప్ప ,టౌన్ అధ్యక్షులు ( సురేష్, ఉపాధ్యక్షులు బి వి రమణ ,క్లస్టర్ ఇంచార్జ్ లు శీ.మద్దిలేటి ,బి.రమేష్ ,బూత్ కన్వీనర్ బి మంజునాథ్ యాదవ్, తీ వి బాబు, లోకేంద్ర ,జు వెంకటేశులు, ఉప్పర శంకర, మైలార్ యాదవ్, ఆది ,దన ,సోము, చిరంజీవి, ఉమా భాస్కర్, తేజ లోకేంద్ర ,రాజగోపాల్, భాష తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలి

## వైద్యాధికారుల శిక్షణ కార్యక్రమంలో సూచనలు

శ్రీ సత్యసాయి జిల్లా ( వైద్యం) డిసెంబర్ 4 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

దేశ వ్యాప్తంగా డిసెంబర్ 21న 05 సంవత్సరాల పిల్లల కోసం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. యస్. ఫైరోజా బేగం, ఇమ్యునైజేషన్ అధికారి డా. కె. సురేష్ బాబు, డా. యం. నాగేందర్ నాయక్ (డిపియంఓ ఎన్.హెచ్.యం), జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సునీల్ కుమార్ సూచించారు.



సమావేశానికి హాజరైన అధికారులు సిబ్బంది

జిల్లాలో మొదటి రోజే (డిసెంబర్ 21 న) 100 లక్ష్యాలను సాధించే విధంగా కార్యక్రమం రూపొందించుకోవాలని, పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ళ లోపు ప్రతి బాలబాలికను తమ సొంత బిడ్డగా భావించి చుక్కలు తప్పకుండా వేయాలని అధికారులు సూచించారు. ఇటుక బట్టీలు, వలస కార్మికులు, కొండ ప్రాంతాలు, సంచార జాతులు, పశువుల కాపరుల కుటుంబాల్లోని పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. బూత్ కార్యక్రమం నిర్వహణపై మాట్లాడుతూ బృంద సభ్యుల్లో ఒకరు పిల్లలను క్యూలో నిలబెట్టడం, ఒకరు చుక్కలు వేయడం, మరొకరు ట్యాలీ షీట్‌లో వివరాలు నమోదు చేసి, ముందుగాసర్వే రికార్డులో గుర్తించడం, బిడ్డ ఎడమచేతి చిటికెన వ్రేలు గోరుచర్మంపై సిరా గుర్తు పెట్టడం తప్పనిసరి అని తెలిపారు. కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి ప్రారంభించాలని సూచించారు. 23 వ తేదీ వరకు జరిగే ఆర్ ఎమ్ ఓ కార్యకలాపాల్లో బృందాలు గృహదర్శనాలు చేస్తూ, ఏ కారణం చేతనైనా చుక్కలు పొందని పిల్లలను గుర్తించి వెంటనే చుక్కలు వేసి, గోడపై స్టెన్సిల్ వేసి, నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ/మండల స్థాయి నాయకులు, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ముందస్తుగా అవగాహన ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి కార్యక్రమం పూర్తి గా విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# సిద్దేశ్వర స్వామి అన్నదాసోహ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

అమరాపురం డిసెంబర్ 4 ప్రభాతవార్త

దక్షిణ భారతదేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రంగాభక్తుల కొంగుబంగారంగా మానవ పూలరతోత్సవాన్ని లాగారు. ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు శ్రీసిద్దేశ్వర స్వామి అన్నదాసోహ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్నికమిటీ సభ్యులు చెళ్లకెర లక్ష్మీనారాయణ చార్, హేమావతి కేఎస్ అశ్వత్ నారాయణ, భీమ సముద్రం సిద్ధప్ప, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కుళ్లాయప్ప అద్దూరి ఈరన్న, తదితరుల సమక్షంలో ఏర్పాటు చేశారు. ఆంధ్ర తో పాటు కర్ణాటక ప్రాంతం నుంచి విచ్చేసిన భక్తులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అన్నదాసోహ కేంద్రం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని హేంజేరు సిద్ధేశ్వర స్వామి లక్ష దీపోత్సవం మరియు పూలరతోత్సవం సందర్భంగా ఏర్పాటు చేశారు.

# నూతన డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయం ప్రారంభం

ధర్మవరం రూరల్ డిసెంబర్ 4 ప్రభాతవార్త



డి డి ఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న హరీష్ బాబు

పంచాయతీ అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతులు, నిధుల కేటాయింపు మరియు అమలు పర్యవేక్షణ ఒకే చోట జరగడం వల్ల పరిపాలనా సామర్థ్యం పెరుగుతుంది అని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 నూతన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ క్రమంలో భాగంగానే శ్రీ సత్య సాయి జిల్లాలోని ధర్మవరం డివిజన్‌కు కేటాయించిన నూతన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాన్ని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హరీష్ బాబు.... గ్రామీణ అభివృద్ధికి కొత్త ఊపు ఇవ్వడానికి, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలకు సంబంధించిన అన్ని సేవలను ప్రజలకు మరింత దగ్గరగా తీసుకురావడానికి, పరిపాలనా వ్యవస్థను పారదర్శకంగా, వేగంగా మరియు సమయబద్ధంగా మార్చడానికి ఈ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అదేవిధంగా ధర్మవరం పరిధిలోని గ్రామాలకు అభివృద్ధి మరింత వేగంగా చేరేందుకు ఈ కొత్త కార్యాలయం కీలకం కానుంది. కార్యాలయ స్థాయిలో సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు ఇక అనవసరంగా గా జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఇది రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అత్యంత ప్రజాహిత నిర్ణయమని పవన్ కళ్యాణ్ అద్భుతమైన నిర్ణయంతో గ్రామాల అడుగడుగున అభివృద్ధి మరింత వేగం అందుకోబోతోందని ధర్మవరం ప్రాంతం అభివృద్ధి బాటలో మరొక పెద్ద ముందడుగు ఇది అని అన్నారు. కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, మండల్ జి.ఎస్. డబ్ల్యూ.ఎస్ అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామీణ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొండ్రెడ్డిపల్లి బీసీ కాలనీలో... టిడిపి నేతలు

## కొండ్రెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించిన టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ బృందం.



బీసీ కాలనీ వీధుల్లో టిడిపి నేతలు

గోరంట్ల డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని ఎగువ గంగంపల్లి పంచాయతీ పరిధిలోని కొండ్రెడ్డిపల్లి గ్రామం గల బీసీ కాలనీలో పలు వీధులకు ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో సిమెంటు రోడ్లు నిర్మాణానికి గురువారం మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు స్థల పరిశీలన కై పర్యటించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ తో పాటు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ నరేష్ తదితరుల ఆధ్వర్యంలో గ్రామంలోని బీసీ కాలనీలో రూ, 5 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు వేయనున్న నేపథ్యంలో ముందస్తుగా ఆ వీధులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సుభహన్, పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతమైన అమరాపురం వరకు నీటిని అందించడమే మా ధ్యేయం..

## ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.



14వ పంప్ హౌస్‌లో బటన్‌ను నొక్కి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త.

మారుమూల నియోజకవర్గమైన మడకశిర ప్రాంతంలోని అమరాపురం మండలం వరకు కృష్ణా జలాల నీటిని అందించడమే మా ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. గురువారం హారే సముద్రం చెరువు నిండడంతో గొల్లపల్లి పంప్ హౌస్ 46వ ప్యాకేజీ 14వ పంప్ హౌస్ నుండి బటన్ ఒత్తి అమరాపురం మండలం లో ఉన్నటువంటి చెరువుల వరకు నీటిని కాలువల ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ: కర్ణాటక సరిహద్దు ప్రాంతం చివరిలో ఉన్న అమరాపురం చెరువు కు కృష్ణా జలాల నీటిని నింపి ఆ ప్రాంతంలోని రైతులకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు కర్ణాటక సరిహద్దు ప్రాంతానికి కృష్ణ జలాలను అందిస్తున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడుకు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. చరిత్రలో మొదటిసారి అమరాపురం వరకు కృష్ణ జలాలను అందిస్తున్న చరిత్ర కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు . కృష్ణ జలాలు అందించడంలో హంద్రీనీవాని సాగునీటిని గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలుగా నిర్వీరం చేశారని వారు ఆరోపించారు. అసాధ్యం కానీ పనిని సీఎం చంద్రబాబు సుసాధ్యం చేసి అమరాపురం చెరువుకు కృష్ణా జలాల నీటిని అందే విధంగా కృషి చేశారని కొనియాడారు. పెనుగొండలో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేసేటప్పుడు ఒకరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కడే బస చేశారని దాంతో ఈ రిజర్వాయర్ నిర్మాణం వేగవంతంగా నిర్మించి నిరును అందించడానికి ప్రత్యేక కృషి చేశారని వారు పేర్కొన్నారు. 2018లో మడకశిర వరకు కృష్ణా జలాలను అందించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. వక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణ. కన్వీనర్ నాగరాజు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పేరెంట్స్ మీటింగ్ కు హాజరు కానున్న ఎంఎల్ఏ

## కళాశాలలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతారా

గుడిబండ డిసెంబర్ 4 ప్రభాతవార్త





మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్ కు ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరు కానున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభించి దాదాపు పది సంవత్సరాలు గడిచాయి. దాదాపు 7 ఎకరాల మైదానం, రహదారి పక్కన కళాశాల ఉండటంతో మండలంలోని విద్యార్థులకు ఓవరం లాంటిదని చెప్పవచ్చు. కానీ రక్షణ గోడ ఏర్పాటు కోసం కళాశాల సిబ్బంది గత కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రహరీ గోడ లేకపోవడంతో గతంలో తాగునీటి కోసం ఉపయోగించే మోటార్లను దుండగులు ఎత్తుకెళ్లారు. అపరిచిత వ్యక్తులు కళాశాల ఆవరణంలో అసాంఘిక కార్యకలాపాలు పాల్పడటం వంటి సంఘటనలు జరిగిన ఉదంతాలు ఉన్నాయి. ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత పాలకులు అదిగో ఇదిగో అంటూ కాలం వెళ్ళదీసారే తప్ప ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుత ఎంఎల్ఏ ఎంఎస్ రాజు నియోజకవర్గం వ్యాప్తంగా సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్న ఎంఎల్ఏ కళాశాల అభివృద్ధికి చొరవ తీసుకుని కళాశాలలో బోధనేతర సిబ్బందిని నియమించాలని, అదనపు గదులు నిర్మాణం, హాస్టల్ సౌకర్యం, ప్రహరీగోడ ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు కోరుతున్నారు.

# రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్

రొళ్ల, డిసెంబర్ 4 ప్రభాతవార్త:



కార్డుదారులతో మాట్లాడుతున్న తాసిల్దార్

మండలంలోని రొళ్ల 1 రేషన్ దుకాణాన్నీ స్థానిక తహసిల్దార్ షేక్షావలి డిప్యూటీ తాసిల్దార్ భాగ్యలక్ష్మి, వీఆర్వో లక్ష్మీనరసింహ గురువారం తనిఖీ చేశారు. సన్న బియ్యం సరిగ్గా అమలు అవుతుందా, అని కార్డుదారులను అడిగి తెలుసుకుని బియ్యం నాణ్యతను పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ.. ప్రజలందరికి సన్న బియ్యం సక్రమంగా అమలు అవుతుందా లేదా అని ఆరా తీశారు. చౌక ధరల దుకాణంలో ఉండాల్సిన ఏర్పాట్ల గూర్చి డిలర్ తో చర్చించారు. చౌక ధరల దుకాణం ద్వారా ఎంత మందికి లబ్ధి చేకూరుతుంది. ఎలాంటి సదుపాయాలు ఉన్నాయి, సరుకులు ఇచ్చే విధానం, నెల వారిగా ఎంత స్టాక్ వస్తుంది ఎంత వెళ్తుంది, రికార్డులు, మిషన్ పనితీరు? ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రేషన్ పంపిణీ చేసేటప్పుడు ఈపాస్ మిషన్ లో రేషన్ కార్డు నంబర్ ఎంట్రీ చేసి రేషన్ దారుని వెలి ముద్ర తో మిషన్ లో వివరాలు పూర్తిగా వచ్చాకే రేషన్ సరుకులు అందించడం జరుగుతుందను డీలర్ నాగరాజ్ తెలియజేశారు. నెల వారిగా 1వ తేది నుంచి 15వ తేది వరకు లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందించడం జరుగుతుందన్నారు. 16తేది నుండి నెల చీవర వరకు ఎప్పుడైనా రేషన్ సరుకులు దుకాణంకి దిగుమతి అవుతాయని డీలర్ తాసిల్దార్ కు తెలిపారు. పేదవారికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందనీ పేర్కొన్నదానిలో వీటిలో ఎలాంటి అవకతవకలు జరగకుండా రేషన్ డీలర్లు తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. షాప్ కు సంబంధించిన బోర్డులు ప్రజలకు ఫ్లెక్సీలు కనిపించే విధంగా అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా తెలియజేశారు .ఇకపై సన్న బియ్యం పై ఎటువంటి అవక తవకలు జరిగిన రేషన్ డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటావని హెచ్చరించారు.

# నేడు మెగా పి టి యం..

కొత్తచెరువు డిసెంబర్ 4 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ , పాఠశాలలలో ఉదయం 10 గంటలకు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించబడునని డి ఈ ఓ జి కృష్ణప్ప తెలిపారు జిల్లాలో మొత్తం 2062 పాఠశాలలో 1.43 లక్షల విద్యార్థుల పదివేల మంది తల్లిదండ్రులు 7500 మంది ఉపాధ్యాయులుజిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో మెగా పేటీఎం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో తెలిపారు. పేటీఎంలో విద్యార్థుల పురోగతి కాకుండా విద్యార్థుల యొక్క ఆరోగ్యం క్రీడలు, పాఠశాలలో వసతులు అంశాల పైన నిర్వహించబడును. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా మొత్తం 22 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు విద్యార్థులు మీటింగ్ ( పిటిఎం) శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి ఒక గంట వరకు నిర్వహించబడునని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎం చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు తప్పక హాజరు కావాలని తెలిపారు.

# పత్తి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

గుత్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త





సిపిఎం నాయకులు రాస్తారోకో చేస్తున్న దృశ్యం

రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వమే కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కిసాన్ యార్డు రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నల్లప్ప, రైతు సంఘం కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, మండల కార్యదర్శి నిర్మల డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక మార్కెట్ యార్డు ఎదురుగా రాస్తారోకో నిర్వహించారు. నిబంధన సాకుతో పత్తి పంట కొనుగోలుకు అధికారులు నిరాకరిస్తున్నారని వారు ఆరోపించారు. నిబంధనలను సడలించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక, రేవతి, మల్లేష్, చందు, రమేష్, నవీన్, మల్లికార్జున, దస్తగిరి, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

గుంతకల్లు, డిసెంబర్ 4 ప్రభాతవార్త



ఎరువుల దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

పట్టణంలోని ఎరువుల దుకాణాలను అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కళ్యాణదుర్గం సహాయ వ్యవసాయ సంచాలకులు, స్క్వాడ్‌గా వ్యవహరిస్తున్న ఎల్లప్ప, మండల వ్యవసాయాధికారిని లీనా వసుంధర స్థానిక లక్ష్మీప్రసాద్ ఫర్టిలైజర్స్, శ్రీకృష్ణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్ దుకాణాల్లో తనిఖీ చేశారు. శ్రీకృష్ణ ఫర్టిలైజర్స్ దుకాణంలో 270 బ్యాగుల 20:20:0:13 ఎరువులు, మెగ్నీషియం సల్ఫేట్ 87 బ్యాగులు అనుమతి లేనివిగా గుర్తించి అమ్మకాలను నిలుపుదల చేసినట్లు వారు పేర్కొన్నారు. వీటి విలువ దాదాపు 3.84 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.

# అన్నదానం చేయడం ఆత్మ సంతృప్తినిచ్చింది: ఎస్సై కృష్ణవేణి

తాడిమర్రి డిసెంబర్ 4 (ప్రభాతవార్త) :



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎస్ఐ కృష్ణవేణి

మండల పరిధిలోని కాశిరెడ్డి నాయన క్షేత్రంలో తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి అన్నదానం చేశారు. కాశిరెడ్డి నాయన క్షేత్రం లో దైవకార్యానికి, మానవ సేవకు చిరునామాగా నిలుస్తోంది. మంగళవారం తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి తమ దాతృత్వాన్ని చాటుకుంటూ ఈ సందర్భంగా ఎస్సై కృష్ణవేణి మాట్లాడుతూ, తాను కోరుకున్న పుణ్యక్షేత్రంలో అన్నదానం కార్యక్రమాన్ని కొనసాగిస్తానని, నిస్సహాయులకు, భక్తులకు కడుపునిండా అన్నం పెట్టడం తమకు ఎంతో ఆత్మ సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. ఎస్సై కృష్ణవేణి పర్యవేక్షణలో జరిగిన ఈ అన్నదానం కార్యక్రమంలో భక్తులకు, పేదలకు, ఆశ్రమం సందర్శకులకు వివిధ రకాల వంటకాలతో భోజనం ఏర్పాటు చేయగా, వందలాది మంది ఈ అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అన్నదానం క్షేత్రం నిర్వాహకులు, పోలీస్‌సిబ్బంది ప్రముఖపాత్ర వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్రం నిర్వాహకులు రామకృష్ణారెడ్డి, తాతిరెడ్డి ,నాగరాజు, ,భాష తో పాటు తాడిమర్రి పోలీస్ సిబ్బంది స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) డిసెంబర్ 4 ప్రభాతవార్త:

శ్రీ సత్యసాయి జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్న సందర్భంగా ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ వ్యాధి చిగర్ మైట్స్ అనే సూక్ష్మ పురుగుల కాటుతో వ్యాపిస్తుందని, ప్రారంభ దశలోనే వైద్య చికిత్స పొందితే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రారంభదశలో గుర్తిస్తే సులభంగా నయం అవుతుంది. కానీ ఆలస్యమైతే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, అవయవాల వైఫల్యం వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్యాధికారులు తెలిపారని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 2024లో 231 నమూనాలు పరీక్షించగా 29 పాజిటివ్ వచ్చాయని, అలాగే 2025లో 99 నమూనాలు పరీక్షించగా ఇప్పటివరకు 6 పాజిటివ్ గా నమోదయ్యాయని, అదృష్టవశాత్తు ఏ మరణాలు సంభవించలేదని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుత మాన్సూన్ అనంతర కాలం కారణంగా పొదలు, గడ్డి పుంతల్లో చిగర్ మైట్స్ విస్తరిస్తుండటమే కేసుల పెరుగుదలకు కారణమని ఆరోగ్యశాఖద్వారా నివేదికలు రూపొందించినట్లు చెప్పారు. లక్షణాలు గమనించినవెంటనే వైద్యులను సంప్రదించండి. స్క్రబ్ టైఫస్‌యొక్క ముఖ్య లక్షణాలలో 5 రోజులకంటే ఎక్కువ ఎక్కువ జ్వరం ఉండటం, తీవ్రమైన తలనొప్పి, శరీరనొప్పులు, కాటువేసిన చోట నలుపు మచ్చ, బలహీనత, రాషెస్ తదితర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పిహెచ్సి/సీహెచ్సి ని సంప్రదించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అన్ని పిహెచ్సి, యూపిహెచ్సి, సీహెచ్సి లకు అలర్ట్ జారీ చేయాలని, ఎలిశా రాపిడ్ టెస్టులు అందుబాటులో ఉంచడం, డాక్సిసైక్లిన్, అజిత్రమైసిన్ నిల్వలు సమీక్షించి అందుబాటులో ఉంచడం, పాజిటివ్ కేసులు నమోదైన ప్రాంతాల్లో తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని వైద్యశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

**ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు:** ఇళ్ల చుట్టూ ఉన్న పొదలు, గడ్డి, చెత్త మొక్కలను తొలగించాలి. పొదలు/గడ్డి ప్రాంతాల్లో పనిచేసేటప్పుడు ఫుల్ స్లీవ్ బట్టలుధరించాలి. ఆధారితరిపెలెంట్లు మరియు దోమ తెరలు వాడాలి. నేలపై నేరుగా కూర్చోకూడదు, పడుకోకూడదు, పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులు తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి

గుత్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

పెన్షనర్లు తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను ఫిబ్రవరి 28లోగా సమర్పించాలని స్థానిక ఉప ఖజానా అధికారి సురేష్‌బాబు తెలిపారు. స్థానిక రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానికంగా ఉన్నవారు ఎస్‌టిఓ కార్యాలయంలో కానీ, మీ సేవలో, పెన్షనర్ల కార్యాలయంలో సమర్పించాలన్నారు. అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నవారు తమకు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే వారి ఇంటి వద్దకు వెళ్లి డిఎస్‌సి ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు అబూబకర్, అసోసియేట్ అధ్యక్షురాలు స్వర్ణాంబ, ఉపాధ్యక్షులు షెక్షావలి, కార్యదర్శి రామమోహన్, కోశాధికారి కుళ్లాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 04-12-2025 PM 10:43 Page 1



# రూ.30 కోట్లతో వేదవతి నదిపై వంతెన, తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ఎన్నో ఏళ్ల కల నెరవేరుతున్నందుకు ప్రజలలో ఉత్సాహం
ఏడాదిన్నరలోపే తారు రోడ్డు, వంతెన నిర్మాణం పూర్తి
బొమ్మగానిపల్లి వద్ద భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం
అసంపూర్తి సచివాలయ భవనాలు నాడు నేడు తరగతి గదులు నిర్మిస్తాం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



వేదవతి నదిపై వంతెన తారు రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం



బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**బ్రహ్మసముద్రం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

మండల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కన్నేపల్లి భూపసముద్రం వేదవతి నదిపై బ్రిడ్జి నిర్మాణం తారు రోడ్డు నిర్మాణపు పనులు నెరవేర్చేందుకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు నడుం బిగించడంతో ప్రజలలో ఆనందం వ్యక్తం అవుతోంది. వేదవతి నదికి నీళ్ల వచ్చిన ప్రతిసారి రాకపోకలు ఆగిపోయి ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బంది పడే వారని, అలాంటి సమస్యను పరిష్కారం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం బ్రిడ్జి నిర్మాణంతారు రోడ్డు పనులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కన్నెపల్లి గ్రామం నుంచి భూపసముద్రం వరకు నాబార్డు ద్వారా రూ.30 కోట్లతో మంజూరైన తారు రోడ్డు, వేదావతి నదిపై వంతెనను ఏడాదిలోపు నిర్మిస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ల పాలనలో ఒక్క రోడ్డు వేయకుండా, కనీసం ఎంపీగా ఉన్న రంగయ్య ఈ గ్రామానికి ఎప్పుడు వచ్చాడో తెలియని పరిస్థితి ఉండేదని, అప్పటి మంత్రికి బయపడి రాలేదంటే ఈ ప్రాంత ప్రజల మీద చిత్తశుద్ధి లేదనేది స్పష్టమవు తుందని విమర్శించారు.కన్నెపల్లి నుంచి భూపసముద్రం వరకు బ్రిడ్జితో పాటు తారు రోడ్డు నిర్మాణం టెండర్ల కోసం కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో తనకు తెలిసిన పెద్ద కాంట్రాక్టర్ ను ఒప్పించి నిర్మాణపు పనులను నిర్వహిస్తున్నట్లు హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. వచ్చే ఏడాదిన్నర లోగా బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా గతప్రభుత్వపాలనలో అర్ధాంతంగా నాడు..నేడు పేరుతో పాఠశాలల్లో భవనాలను వదిలేశారని, వాటిని కూడా దాతల సహకారంతో పూర్తి చేస్తున్నామన్నారు. అలాగే కన్నెపల్లి గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన సచివాలయ భవనాన్ని పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో 39 రోడ్లు మంజూరైతే, కళ్యాణదుర్గం నియోజకవర్గానికే 24 రోడ్లు మంజూరయ్యాయని హర్షధ్వనాల మధ్య తెలిపారు. నియోజకవర్గంలోని 72 పంచాయతీ లతో పాటు కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో కూడా సొంత నిధులతో ఫ్రీజర్ శవపేటికలనుఏర్పాటు చేస్తామని, వాటితో పాటు ప్రతి మండల కేంద్రానికి ఒక వ్యాన్ కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు బీటీపీ కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా నియోజకవర్గంలోని 114 చెరువులకు సాగునీళ్లు అందించి ప్రజల వద్దకు వెళతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**గుంతకల్లు, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



శిలాఫలకం ఆవిష్కరించి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

డివిజనల్ డెవలప్ మెంట్ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గురువారం టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్‌తో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. డిఎల్‌డిఒ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గ్రామాలను ప్రక్షాళన చేసి అభివృద్ధి వైపు తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ ముందుకెళుతున్నారన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. గతంలో జిల్లాకేంద్రాల్లో పరిష్కరించాల్సిన సమస్యలను కూడా ప్రస్తుతం స్థానికంగా పరిష్కారమయ్యే విధంగా ప్రభుత్వం నూతనసంస్కరణలను తీసుకొచ్చిందన్నారు. ప్రజలు కార్యాలయాలను సద్వినియోగం చేసుకోవాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, ఆర్డీఒ శ్రీనివాస్, తహశీల్దార్ రమాదేవి, ఎంపీపీ మాధవి, ఎంపిడిఒ దేవదాస్, ఈఒఆర్‌డి నాగభూషణం, మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ సుగాలిలక్ష్మీదేవి, మండలకన్వీనర్ రామన్నచౌదరి, నాయకులు తలారి మస్తానప్ప, మున్సిపల్ కౌన్సెల్ మెంబర్, న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి, నాయకులు గుజరి మహమ్మద్‌ఖాజా, హనుమంతు, అంజి, ఫజులు, ఫ్రూట్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# పోతుకుంట గ్రామంలో క్షయవ్యాధి అవగాహన...




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్ డిసెంబర్ 4 ప్రభాతవార్త**

మ్తండలపరిధిలోని పోతుకుంట గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ధర్మవరం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరం లో నాల్గవ రోజు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాధికారి డా.డి.మల్లికార్జున పర్యవేక్షణలో వాలంటీర్లు గ్రామస్తులను శిబిరానికి వచ్చి ఆరోగ్య పరీక్షలకు సహకరించారు. శిబిరానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన నాగేందర్ శ్రీ సత్యసాయి జిల్లా కోఆర్డినేటర్, క్షయవ్యాధి లక్షణాలు, జాగ్రత్తలు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య బృందంలో డా. వి. పుష్పలత (మెడికల్ ఆఫీసర్), బి. శ్యామల , కె. గౌతమీ, పీ.చరణ్య, ఎం. లక్ష్మీనారాయణమ్మ, జె.జ్యోతి పాల్గొని బిపి, షుగర్‌వంటి పరీక్షలు నిర్వహించి పౌష్టికాహారం, శుభ్రత, సాధారణ వ్యాధుల నివారణ గురించి వివరించారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదాల అవగాహన కార్యక్రమంలో ముస్తఫా (ఫైర్ ఆఫీసర్) విశ్వనాథ్ (ఫైర్‌మ్యాన్) అగ్ని ప్రమాదాల నివారణ, అగ్నిశామక పరికరాల వినియోగం , అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ ప్రజలు వాలంటీర్లకు మార్గనిర్దేశం చేశారు. ఆరోగ్య సిబ్బంది, ఫైర్ అధికారులు, వాలంటీర్ల సమన్వయంతో విజయవంతంచేశారు.

# శ్రీరామ రెడ్డి మంచినీటి పథకం కార్మికుల రిలే నిరాహార దీక్షలకు ప్రజాసంఘాల మద్దతు

**కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 4 ప్రభాత వార్త**



కార్మికుల దీక్షకు మద్దతు తెలుపుతున్న నాయకులు

నియోజకవర్గ కేంద్రం కళ్యాణదుర్గం తాసిల్దార్ కార్యాలయం ఎదుట గత 18 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న శ్రీరామ రెడ్డి మంచినీటి పథకం కార్మికులకు ప్రజాసంఘాల నాయకులు గురువారం తమ మద్దతును తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించడానికి ప్రభుత్వం పాలకులు చొరవ చూపాలని వీరి దీక్షల కారణంగా గ్రామాలలో మంచినీటి పథకం సరిగ్గా అమలుకాక పోతోందని దాంతో సమస్యలు భారీగా ఉత్పన్నం అవుతున్నాయని పల్లెటూర్లలో మంచినీరులేక తీవ్రఇబ్బందులు పడుతున్నారని ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని కార్మికుల డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దీక్షల కొనసాగింపును తక్షణం నిలిపివేసే విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రభుత్వ పెద్దలు అధికార యంత్రాంగం చొరవ చూపాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఆర్కే రాజు తిప్పే నాయక్ గురుమూర్తి గూనిపల్లి నాగరాజు షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలలకు మైక్ సెట్‌లు అందించిన బద్దే నాయక్

**కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 4 ప్రభాతవార్త**

నియోజకవర్గం పరిధిలోని శెట్టూరు మండలంలో రేపటి రోజు ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ డే నిర్వహణ సందర్భంగా మాకొడికి ఉన్నత పాఠశాల మరియు అయ్యగార్లపల్లి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు,ప్రతాప్ విన్నపం మేరకు రెండు పాఠశాలలకు 28,వేల విలువ గల మైక్ లను ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సొంత నిధులతో అందించారు. స్థానిక కళ్యాణదుర్గం ట్రస్ట్ కార్యాలయంలో గురువారం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల లో ఏ కార్యక్రమం చేయాలన్నా ఇబ్బందికరంగా ఉండేదని ఇదే విషయాన్నీ బద్దే నాయక్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణం తమకు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఆపదలో గాని ఏదైనా అవసరం ఉన్నప్పుడు గానీ సహృద్భావంతో స్పందిస్తున్న బద్దే నాయక్ కు పాఠశాల విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సత్య సాయి సేవా సదనలో శరణు ఘోష

మందిరంలో పడి పూజ 500 మంది అయ్యప్పలకు అన్నదానం

**గోరంట్ల డిసెంబర్ 4 ప్రభాతవార్త**



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శివారెడ్డి దంపతులు

పట్టణంలోని శ్రీ సత్య సాయి సేవాసదన్ లో నిర్వాహకులు జిల్లా సమన్వయకర్త విజయ వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున కార్తీక మాస అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సేవాసదన్ లో అయ్యప్పల గురుస్వామి తిప్పన్న ఆధ్వర్యంలో దాదాపు 500 మంది అయ్యప్ప దీక్ష పరులు పడి పూజ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో నిర్వాహకులు విజయ వెంకట శివారెడ్డి చేతులు మీదుగా 500 మందికి పైగా అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు, సునీత, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించిన వరప్రసాద్

**గుడిబండ డిసెంబర్ 4 ప్రభాతవార్త**



నాగమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మైనగానపల్లి గ్రామానికి చెందిన నాగమ్మ అనే దళిత మహిళ మృతి చెందడంతో ఆమె కుమారుడైన మంజునాథ్ కు జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్టు సభ్యుడు వరప్రసాద్ వ్యక్తిగత సహాయంగా 3 వేల రూపాయలు, బలిజ సంఘం సభ్యులు 2 వేలు మొత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం తో పాటు భవిష్యత్తులో ఎటువంటి సహాయం కావాలన్నా జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్,మాజీ బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్, గోపాల్,లక్ష్మీకాంతప్ప, కిష్టప్ప, చిత్తయ్య, నాగేంద్రప్ప,గోపాల్, రంగధామ, తిమ్మరాజు,మంజునాథ్, సన్నప్ప,నాగరాజ్, బాబు, రేవంత్, పండప్ప,వరప్రసాద్, బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సచివాలయాలను తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపిడిఒ

**లేపాక్షి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని సచివాలయం-1, సచివాలయం-2ను డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాస్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది హాజరుపట్టికను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సచివాలయాలకు వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. సచివాలయం సిబ్బంది ఎక్కడికి వెళ్లినా మూమెంట్ రిజిస్టర్‌లో నోట్ చేసి వెళ్లాలని సూచించారు. అదేవిధంగా పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి డిప్యూటీ ఎంపిడిఒ జనరల్ నాగరాజు పాల్గొన్నారు.

# ఇనుప తీరుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**అగళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



ఆత్మహత్య చేసుకున్న మహాలింగ

మండల కేంద్రమైన అగళి ఎస్సీ కాలనీకి చెందిన మహాలింగ (32) గురువారం ఇంటిలో ఇనుప తీరుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శోభరాణి, ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మహాలింగ వెల్డింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. సంపాదించిన డబ్బును ఇంటికి సరిగా ఇవ్వడని, భార్యతో చిన్నగా గొడవ పడి మనస్సు నొచ్చుకుని క్షణికావేశంతో ఉరివేసుకున్నట్లు ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు. గత నాలుగైదు రోజుల క్రితం భార్యను బ్యాంక్ కోచింగ్ కోసం నంద్యాలకు విడిచి పెట్టి వచ్చాడు. ఇంట్లో ఒంటరిగా ఉండి దీర్ఘంగా ఆలోచించి మనస్సు కలత చెంది, విరక్తి చెంది మహా లింగ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు. భార్య నంద్యాలలో ఉండటం, చిన్న పాపను పుట్టింటిలో వదలడంతో తమ్ముడు శివ పోలీసేస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు ఎస్ఐ శోభారాణి అనుమతి మేరకు ఏఎస్ఐ శ్రీరాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మాకు సహాయసహకారాలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

మా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు , మాజీ ఎమ్ ఎల్ సి గుండుమల తిప్పేస్వామి లకు ధన్యవాదాలు..
భారత దివ్యాంగ మహిళల క్రికెట్ టీమ్ కెప్టెన్ దీపిక..



భారత దివ్యాంగ మహిళల క్రికెట్ టీమ్ కెప్టెన్ దీపిక కు సన్మానిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు.

**మడకశిర టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త**

దివ్యాంగులం అనే చిన్న చూపు లేకుండా మా వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు,మా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి భారత దివ్యాంగుల మహిళా క్రికెట్ టీమ్ కెప్టెన్ దీపిక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో దీపిక హాజరయ్యారు. ఇటీవల దివ్యాంగ మహిళల క్రికెట్ ప్రపంచకప్ సాధించిన సందర్భంగా టీమ్ కెప్టెన్ దీపికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యేలు, అధికారులు ఘనంగా సత్కరించారు. ఇలాంటి మరెన్నో విజయాలను మన దేశానికి అందించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. దివ్యాంగులు అంటే ఏమీ సాధించలేని వారు కాదని వాళ్లు తలచుకుంటే ప్రపంచ కప్ కూడా సాధిస్తారని నిరూపించిన క్రికెట్ టీమ్ సభ్యులకు ముఖ్యమంత్రి సిఎంచంద్రబాబు నాయుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు. టీమ్ ను ప్రోత్సహిస్తూ, అందరినీ ఒకే తాటిపైకి తెచ్చి విజయతీరానికి చేర్చి, మన దేశానికి ప్రపంచకప్ అందించిన దీపికను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తనకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చారని దీపిక పేర్కొన్నారు. తమను ఈ విధంగా ప్రోత్సహించిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎప్పటికీ ఉండాలని, తమను ఇదేవిధంగా ప్రోత్సహిస్తే మరిన్ని విజయాలు సాధిస్తామని దీపిక పేర్కొన్నారు.

# బోయ ఆనంద్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అండగా నిలబడతా

వైకాపా సమన్వయకర్త తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 4 ప్రభాతవార్త**



ఆనంద్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న రంగయ్య

కళ్యాణదుర్గం పట్టణ శివార్లలో అనుమానాస్పదంగా మృతి చెందిన బోయ ఆనంద్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అండగా నిలబడతానని వైకాపా సమన్వయకర్త మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు ఆయన నియోజకవర్గం పరిధిలోని బ్రహ్మసముద్రం మండలం యనకల్లు గ్రామంలో మృతుడి కుటుంబీకులను గురువారం పరామర్శించారు ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ పై నమ్మకం ఉందని ఆనంద్ మృతికి కారకులైన వారిని గుర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు మృతుడి కుటుంబానికి అన్ని రకాలుగా అండదండలు అందించి పార్టీ పరంగా పై స్థాయి నుంచి కూడా తగిన సహాయ సహకారాలు అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని బాధితుల పక్షాన పోరాటం కొనసాగిస్తానని కళ్యాణదుర్గం నియోజకవర్గం లో బడుగు బలహీన వర్గాల పై జరుగుతున్న దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసే విధంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తానన్నారు వైసీపీ నాయకులు చంద్ర శేఖర రెడ్డి ఎర్రంపల్లి కృష్ణమూర్తి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# ఉరివేసుకుని వన్నూరుస్వామి అనే వ్యక్తి ఆత్మహత్య

**బెలుగుప్ప, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న వన్నూరు స్వామి



వన్నూరు స్వామి ఫైల్‌ఫోటో

బెలుగుప్ప మండల పరిధిలో ఆవులన్న గ్రామంలో బుధవారం రాత్రి మద్యం తాగి బెడ్‌షీట్‌తో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందాడని అతని భార్య రామాంజినమ్మ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రోజు మద్యం సేవిస్తూ అనారోగ్యంతో ఉన్నాడని, ఇంతకు ముందు కూడా వైద్యం చేయించిన సమయంలో వైద్యాధికారులు మద్యం సేవించ రాదని తెలిపినా వినకుండా అలాగే తాగేవాడని తెలిపారు. కడుపు నొప్పి తాలలేక మద్యం సేవించిన మత్తులో ఉరివేసుకుని మృతి చెందాడని, కేసు నమోదు చేస్తామని ఎస్ఐ శివ తెలిపారు.

# ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు

**ఉరవకొండ, డిసెంబరు 4 ప్రభాతవార్త**




ప్రముఖ గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

తెలుగు సినిమా సంగీత దర్శకుడు, ప్రముఖ నేపథ్య గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి వేడుకలు గురువారం రాత్రి ఉరవకొండ పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న ఘంటసాల అభిమానులు, సంగీతారాధకులు ఘంటసాల వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఆయన పాడిన పాటలను పాడి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఘంటసాల మధుర గాయకులని ఆయన వేలాది పాటలను పాడి తెలుగు ప్రేక్షకులను అలరించారన్నారు. అమృత కంఠుడైన ఘంటసాల భౌతికంగా లేకపోయినా ఆయన పాడిన పాటలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.లక్ష్మీనారాయణ, సభ్యులు సి.నాగేశ్వరరావు, అభిమానులు కర్నణ శ్రీనివాసరావు, నిస్వార్థ వ్యవస్థాపకుడు తాటికొండ వెంకట్, మాస్టర్ టైలర్ మాబు, కరెంటు గోపాల్, పి. నిరంజన్ గౌడ్, పి.లెనిన్ బాబు, శ్రీనివాస గుప్త, అమరేంద్ర, ఖాజా పీరా తదితరులు పాల్గొన్నారు.

# డీడీఓ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 4 ప్రభాతవార్త**



డి డి ఓ కార్యాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయంను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించగా కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కార్యాలయం వద్ద శిలాపలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక నుంచి గ్రామీణ అభివృద్ధి మరింత వేగంగా జరిగేందుకు దోహదపడుతుందని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా స్థానిక అధికార సిబ్బంది పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిడిఒ నాగేశ్వరరావు పి ఆర్ డి ఈ రాజన్న ఎంపీడీవో ధనుంజయనాథ్ ఏవో శంకర్ ఈ ఓ ఆర్ డి రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు ప్రారంభం..

**మడకశిర టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త.**



భక్తరహళ్లి, జిల్లెడుగుంట గ్రామాలలో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర ప్రజల అవసరాల మేరకు స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు అన్ని వసతులు ఏర్పాటు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. తాజాగా మడకశిర మండలం, భక్తరహళ్లి, జిల్లెడుగుంట గ్రామాల్లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను ఎమ్మెల్యే ఏర్పాటు చేశారు. గురువారం ఈ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఎమ్మెల్యే ఎమ్మెస్‌రాజులు ప్రారంభించారు. భక్తురపల్లి, జిల్లెడకుంట గ్రామాలలో అధికారులుచేసిన ఏర్పాట్లు, సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. ప్రజలకు ఏ అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వాటిని ఏర్పాటుచేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. గత పాలనలో ప్రజలు ఏమేమి సదుపాయాలు, సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని వాటినన్నింటినీ కూటమి పాలనలో పూర్తిచేసి ప్రజలను సంతోషంగా ఉండమే లక్ష్యంగా పని చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ నాగరాజు, టీడీపీ నాయకులు, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రమైన జ్వరంతో ఏడాదిన్నర వయస్సు గల చిన్నారి మృతి

ఒక్కగానొక్క కుమార్తె మృతితో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు

**ఉరవకొండ, డిసెంబరు 4 ప్రభాతవార్త**





తీవ్రమైన జ్వరంతో చనిపోయిన చిన్నారి తనుశ్రీ , తనుశ్రీ ( ఫైల్ ఫొటో )

ఉరవకొండ నియోజకవర్గం లోని విడపనకల్లు మండల కేంద్రం బీసీ కాలనీకి చెందిన వ్యవసాయ కూలీలు వినోద్, వసంత దంపతుల కుమార్తె ఏడాదిన్నర వయసుగల తనుశ్రీ తీవ్రమైన జ్వరంతో గురువారం రాత్రి మృతి చెందింది. స్థానికుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... తనుశ్రీకు రెండురోజులుగా జ్వరంరావడంతో స్థానికంగానేచికిత్స చేయించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే సాయంత్రం ఇంటి వద్ద పడిపోయింది. దీంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు స్థానిక పీహెచ్సీ కు తీసుకెళ్లగా అక్కడ పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. దీంతో 108 అంబులెన్స్ లో చిన్నారిని హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ పరీక్షించిన వైద్యులు చిన్నారి తనుశ్రీ అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. ఒక్కగానొక్క కుమార్తె జ్వరంతో మృతిచెందడంతో చిన్నారితల్లిదండ్రులు వినోద్, వసంతబోరున విలపిస్తున్నారు. అప్పుడే నీకు నూరేళ్లు నిండిపోయాయా తల్లి అంటూ చిన్నారి తనుశ్రీను హత్తుకుని గుండెలవిసేలా రోదించడం అందరిని కంటతడి పెట్టించింది.

# ఉచిత కంటి ఆపరేషన్ల కోసం 12 మంది బళ్లారికు తరలింపు

-లయన్స్‌క్లబ్‌లోని శాశ్వత కంటి పరీక్ష కేంద్రంలో పరీక్షలు



ఆపరేషన్ల కోసం బళ్లారిలోని ఎల్‌వీ ప్రసాద కంటి ఆసుపత్రికి రోగులను పంపుతున్న దృశ్యం

**ఉరవకొండ, డిసెంబరు 4 ప్రభాతవార్త**

ఉచిత కంటి ఆపరేషన్ల కోసం 12 మందిని కర్నాటక రాష్ట్రం బళ్లారిలోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి గురువారం తరలించినట్లు లయన్స్‌క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఉరవకొండ చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉరవకొండ లయన్స్‌క్లబ్ స్టడీ, యోగ కేంద్రం ఆవరణంలో ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన శాశ్వత ఉచిత కంటి పరీక్షల కేంద్రంలో నిత్యం పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇక్కడ నిర్వహించిన పరీక్షల్లో కంటిలో శుక్లం ఆపరేషన్లు అవసరమైన వారిని ఎంపిక చేసి ప్రత్యేక వాహనంలో బళ్లారికి తరలించి అక్కడ ఆపరేషన్ల అనంతరం వారిని సురక్షితంగా తిరిగి ఇక్కడికి చేర్చడం నిత్యం జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బి.లక్ష్మీనారాయణ, రీజినల్ ఛైర్మెన్ టి.గణేష్‌బాబు, డిస్ట్రిక్ట్ ఛైర్‌పర్సన్ కొమ్మసాని బాలచంద్ర, సభ్యులు జి.కె.శ్రీధర్, సి.నాగేశ్వరరావు, ఐ విజన్ ఉష తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవు

**గుంతకల్లు, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

10వ తరగతి పరీక్షల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవని మండల విద్యాధికారులు మస్తాన్‌రావు, సుబ్బరాయుడు గురువారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. పరీక్షల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కన్నా అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఆయా పాఠశాలల యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని వారు పేర్కొన్నారు.

